హర హర శంకర ఓం జయ జయ శంకర








శ్రీ-వేదవ్యాసాయ నమః

## శ్రీమద్-ఆద్య-శంకర-భగవత్పాద-పరంపరాగత-మూలామ్నాయ-సర్వజ్ఞ-పీఠమ్
## శ్రీ-కాంచీ-కామకోటి-పీఠమ్
## జగద్గురు-శ్రీ-శంకరాచార్య-స్వామి-శ్రీమఠ-సంస్థానమ్

# ॥శ్రీ-వ్యాస-పూర్ణిమా-లఘు-పూజా-పద్ధతిః॥

౫౧౨౮ పరాభవః / శాంకర-సంవత్సరః ౨౫౩౫
ఆషాఢ-పూర్ణిమా (29.07.2026)

## వ్యాస మహిమ

ప్రతి సంవత్సరము ఆషాఢ మాసం పౌర్ణమి రోజు వ్యాసాచార్యుల పూజను సర్వ మఠాధిపతులు మరియు సన్న్యాసులు చేస్తూ వచ్చేడి మహాపుణ్యదినము. త్రిమతస్థులు ఆరోజున వ్యాసభగవానుడిని పూజించుచున్నారు.

శ్రీ వ్యాసులు వేదాన్ని ఋుక్, యజుస్, సామ, అథర్వణ అని నాలుగు భాగాలుగా విభజించి పైల, వైశంపాయన, జైమిని, సుమంతు అని నలుగురు శిష్యులకు అధ్యయనం చేయించారు. ఈ నలుగురి శిష్యులనుండి మన దేశములో గురుశిష్య అధ్యయన పారంపర్యము నేటివరకు అవిచ్ఛిన్నముగా వస్తున్నది.

కృష్ణద్వైపాయనుడు అనే నామధేయము కూడా ఆయినకి సుప్రసిద్ధం. మహాభారతములో వ్యాసభగవానుని నామము ఏర్పడిన క్రమమును తెలుపుచున్నారు.

వేద-ధర్మ-శాస్త్ర-పరిపాలన-సభా
9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

యో వ్యస్య వేదాంశ్చతురః తపసా భగవాన్ ఋషిః|
లోకేవ్యాసత్వమాపేదే కార్ష్ణ్యాత్ కృష్ణత్వమేవ చ||

ఐదవ వేదమని ప్రసిద్ధిగాంచిన గొప్ప ఇతిహాస రత్నాన్ని కూడా వ్యాసులే రచించారు. అష్టాదశ పురాణాలు కూడా ఆయిన చేతనే రచించబడ్డాయి. సనాతన ధర్మములో చెందిన అందరికి ప్రామాణికమైన బ్రహ్మసూత్రము, భక్తిరసాన్ని పెంపొందించే శ్రీ మద్భాగవతము శ్రీ వ్యాసుల చేత రచించబడినవే.

వ్యాస భగవానుని ప్రతి యుగానికి ఆధికారిక పురుషుడుగా (ప్రజలకు తగిన రీతిలో వేదము మరియు తదనుగుణమైన గ్రంథాలను సమకూర్చి ఇచ్చే శక్తి సామర్థ్యాలు కలిగియున్నవాడుగా) పురాణాలు చెబుతున్నాయి. ద్వాపరయుగములో "అపాంతరచమస్" అని పిలవబడిన ఆయిన ద్వాపర-కలియుగ సంధిలో "కృష్ణద్వైపాయనుడు" గా అవతరించారు అని "యావదధికారం అవస్థితిః ఆధికారికాణామ్" అని బాదరాయణ సూత్ర భాష్యములో భగవత్పాదులు తెలుపుచున్నారు.

బాదరాయణులు వేరు వ్యాసులు వేరు అనే నవీన శాస్త్రవేత్తల అభిప్రాయము ఎంత మాత్రమూ సబబు కాదు. సంప్రదాయ వైరుధ్యము కూడా. పరాశరులు యొక్క పుత్రులైన శ్రీ వ్యాసులకు పారాశర్యుడు అని పేరు కూడా ఉన్నది. "స హోవాచ వ్యాసః పారాశర్యః" అని వేదములో చూస్తున్నాము. బ్రహ్మసూత్రానికి భిక్షుసూత్రము అనే ప్రసిద్ధిని కూడా చూస్తున్నాము. పారాశర్యులే భిక్షు సూత్రాన్ని రచించినవారని పాణిని మహర్షి తన సూత్రములో "పారాశర్యశిలాలిభ్యాం భిక్షునటసూత్రయోః" అని చెబుతున్నారు. అందువలన మన గ్రంథములలో వచ్చెడి పారాశర్యడు, బాదారాయణుడు, వేదవ్యాసుడు, కృష్ణద్వైపాయనుడు, సత్యవతీసుతుడు అని అన్ని నామములు వ్యాసున్నే సూచిస్తాయి.

వేదాంత ఉపదేశ గురుపారంపర్యములో కూడా అతను ముఖ్యస్థానము పొందుచున్నారు.అద్వైత సంప్రదాయములో ఆదిగురువులైన నారాయణుడు మొదలుగొని శ్రీశంకరభగవత్పాదులు అతని శిష్యులు వరకు ఉన్న గురు క్రమ వరుసలో వ్యాసుడు అతని పుత్రుడు శుకుడు వీళ్ళిద్దరిని మధ్యస్థానములో పెట్టి స్తుతించడం ఆనవాయతి.

ఆషాఢ మాసములో వర్షాకాలము ప్రారంభమగును. ఆ సమయములో కీటకాది

ప్రాణులు ఇచ్చటను అచ్చటను సంచరించును. అందువలన తనచే ఏ ఒక్క ప్రాణికి హింస కలుగకుండా ఉండుట కొరకు సన్యాసులందరు ఒకే చోట యుండి చాతుర్మాస్యవ్రతాన్ని అనుష్ఠించడమనేది మన దేశములో అనాదికాలముగా పాటింపబడుచున్నది. అటువంటి చాతుర్మాస్యవ్రత ప్రారంభములో ఆషాఢ పౌర్ణమి రోజున వాళ్ళు ముందు చెప్పిన విధముగా వ్యాసభగవానుని పూజించుచున్నారు. అందు చేత ఆషాఢ పౌర్ణమి వ్యాసపౌర్ణమి పిలవబడుచున్నది.

అయితే సన్యాసులకు మాత్రమే కాకుండా వ్యాసభగవానుడు భారతదేశము మాత్రం కాదు ఈ ప్రపంచానికి చేసిన మహదుపకారాన్ని జనులు మరచిపోరాదు.అందువలన అతన్ని భక్తిశ్రద్ధలతో పూజించడం మన అందరి కర్తవ్యము.

కావున వ్యాస పౌర్ణమిరోజును వ్యాసభగవంతుడియొక్క చిత్రపటములో, వ్యాసమహర్షి విభాగము చేసిన వేదపుస్తకములో, లేకపోతే ఆయిన రచించిన పురాణపుస్తకములో కాని, భగవద్గీత పుస్తకములో కాని ఆవాహనము చెయ్య వచ్చును. ప్రతియొక్క ఇంట్లో ఈయొక్క పూజ జరుగవలెను, పురుషులు, స్త్రీలు అందరూ పాలుగోవచ్చును. దీని వల్ల లోకము సుభిక్షముగా ఉంటుంది, కాలములో వర్షము కొరుస్తుంది, సంతతి వర్ధిస్తుంది, వ్యాధులు తొలగుతుంది.

అది మాత్రముకాక వ్యాసపౌర్ణమిని గురు పౌర్ణమి అని కూడ నామము ఉండడమువల్ల, గురు పరంపరలో వచ్చిన ఆచార్యులు అందరిని స్మరించవలెను. దానికిగల స్తోత్రములు ఉన్నాయి.దీనికొరకు క్రింద ఇవ్వబడిన లఘుపూజాపద్ధతి ప్రచురించబడుచున్నది

(60 సంవత్సరములకు ముందుగా 1960 శార్వరి వర్షము ఆషాఢ మాస శ్రీ మఠముయొక్క పత్రిక కామకోటిప్రదిప ప్రతి మరియు 1953 నందన వర్షముయొక్క మకర మాసముయొక్క బ్రహ్మశ్రీ శ్రీవత్స సోమదేవ శర్మగారి వైదికధర్మ సంవర్ధినీ ప్రతినుండి కూడ ఈ వ్యాసము మరియు నామావళిలు సేకరింపబడ్డాయి.)

# ॥పూజా-పద్ధతిః॥

(ఆచమ్య)
[విఘ్నేశ్వరపూజాం కృత్వా।]

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే॥

ప్రాణాన్ ఆయమ్య। ఓం భూః + భూర్భువః సువరోమ్।
(అప ఉపస్పృశ్య, పుష్పాక్షతాన్ గృహీత్వా)

మమోపాత్తసమస్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే అద్య బ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే అష్టావింశతితమే కలియుగే ప్రథమే పాదే జంబూద్వీపే భారతవర్షే భరతఖండే మేరోః దక్షిణే పార్శ్వే అస్మిన్ వర్తమానే వ్యావహారికాణాం ప్రభవాదీనాం షష్ట్యాః సంవత్సరాణాం మధ్యే **పరాభవ**-నామ-సంవత్సరే **దక్షిణాయనే గ్రీష్మ**-ఋతౌ **కటక-ఆషాఢ**-మాసే **శుక్ల**-పక్షే **పౌర్ణమాస్యాం** శుభతిథౌ **సౌమ్య**-వాసరయుక్తాయామ్ **ఉత్తరాషాఢా**-నక్షత్ర (౧౫:౩౫)యుక్తాయాం **ప్రీతి**-యోగయుక్తాయాం **భద్రా**-కరణ (౦౭:౧౫; **బవ**-కరణ)యుక్తాయామ్ ఏవం-గుణ-విశేషణ-విశిష్టాయామ్ అస్యాం **పౌర్ణమాస్యాం** శుభతిథౌ శ్రీపరమేశ్వరప్రీత్యర్థమ్

- ఉత్తరాషాఢా-నక్షత్రే ధనూరాశౌ ఆవిర్భూతానాం శ్రీమత్-శంకర-విజయేంద్ర-సరస్వతీ-శ్రీపాదానాం, శతభిషజ్-నక్షత్రే కుంభ-రాశౌ ఆవిర్భూతానాం శ్రీమత్-సత్య-చంద్రశేఖరేంద్ర-సరస్వతీ-శ్రీపాదానామ్ అస్మాకం జగద్గురూణాం దీర్ఘ-ఆయుః-ఆరోగ్య-సిద్ధ్యర్థం,
- తైః సంకల్పితానాం సర్వేషాం లోక-క్షేమార్థ-కార్యాణాం వేద-శాస్త్రాది-సంప్రదాయ-పోషణ-కార్యాణాం వివిధ-క్షేత్ర-యాత్రాయాశ్చ అవిఘ్నతయా సంపూర్త్యర్థం
- కామకోటి-గురు-పరంపరాయాం కామకోటి-భక్త-జనానామ్ అచంచల-భావశుద్ధ-దృఢతర-భక్తి-సిద్ధ్యర్థం, పరస్పర-ఐకమత్య-సిద్ధ్యర్థం
- భారతీయానాం మహాజనానాం విఘ్న-నివృత్తి-పూర్వక-సత్కార్య-ప్రవృత్తి-ద్వారా ఐహిక-ఆముష్మిక-అభ్యుదయ-ప్రాప్త్యర్థమ్, అసత్కార్యేభ్యః నివృత్త్యర్థం
- భారతీయానాం సంతతేః సనాతన-సంప్రదాయే శ్రద్ధా-భక్త్యోః అభివృద్ధ్యర్థం

- సర్వేషాం ద్విపదాం చతుష్పదామ్ అన్యేషాం చ ప్రాణి-వర్గాణామ్ ఆరోగ్య-యుక్త-సుఖ-జీవన-అవాప్త్యర్థమ్
- అస్మాకం సహ-కుటుంబానాం ధర్మ-అర్థ-కామ-మోక్ష-రూప-చతుర్విధ-పురుషార్థ-సిద్ధ్యర్థం వివేక-వైరాగ్య-సిద్ధ్యర్థం

శ్రీ-వ్యాసాచార్య-ప్రీత్యర్థం వ్యాస-పూర్ణిమా-మహోత్సవే యథాశక్తి-ధ్యాన-ఆవాహనాది-షోడశోపచారైః శ్రీ-వ్యాసాచార్య-పూజాం కరిష్యే। తదంగం కలశపూజాం చ కరిష్యే। [కలశపూజాం కృత్వా।]

## ॥ధ్యానమ్॥

అభ్ర-శ్యామః పింగ-జటా-బద్ధ-కలాపః
ప్రాంశుర్దండీ కృష్ణమృగ-త్వక్-పరిధానః।
సర్వాన్ లోకాన్ పావయమానః కవి-ముఖ్యః
పారాశర్యః పర్వ-సురూపం వివృణోతు॥౧॥

వ్యాసం వసిష్ఠ-నప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్।
పరాశరాత్మజం వందే శుక-తాతం తపోనిధిమ్॥౨॥

కృష్ణ-ద్వైపాయనం వ్యాసం సర్వ-భూత-హితే రతమ్।
వేదాబ్జ-భాస్కరం వందే శమాది-నిలయం మునిమ్॥౩॥

విశ్వరూపం చ విశ్వేశం విశ్వ-సత్తా-ప్రదం శివమ్।
వేదయోనిమహం వందే వ్యాసం వేదార్థ-సిద్ధిదమ్॥౪॥

అస్మిన్ చిత్రపటే/పుస్తకే/కలశే శ్రీ-వ్యాసాచార్యాన్ ధ్యాయామి। శ్రీ-వ్యాసాచార్యాన్ ఆవాహయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, ఆసనం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, స్వాగతం వ్యాహరామి। పూర్ణకుంభం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, పాద్యం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, అర్ఘ్యం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, ఆచమనీయం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, మధుపర్కం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, స్నపయామి। స్నానానంతరమ్ ఆచమనీయం సమర్పయామి।

శ్రీ–వ్యాసాచార్యేభ్యో నమః, వస్త్రం సమర్పయామి।
శ్రీ–వ్యాసాచార్యేభ్యో నమః, యజ్ఞోపవీతం సమర్పయామి।
శ్రీ–వ్యాసాచార్యేభ్యో నమః, దివ్యపరిమలగంధాన్ ధారయామి।
గంధస్యోపరి హరిద్రాకుంకుమం సమర్పయామి।
శ్రీ–వ్యాసాచార్యేభ్యో నమః, అక్షతాన్ సమర్పయామి। పుష్పైః పూజయామి।

## ॥శ్రీవ్యాసాచార్యాష్టోత్తరశతనామావలిః॥

ఓం నారాయణకులోద్భూతాయ నమః
ఓం నారాయణపరాయ నమః
ఓం వరాయ నమః
ఓం నారాయణావతారాయ నమః
ఓం నారాయణవశంవదాయ నమః
ఓం స్వయంభూవంశసంభూతాయ నమః
ఓం వసిష్ఠకులదీపకాయ నమః
ఓం శక్తిపౌత్రాయ నమః
ఓం పాపహంత్రే నమః
ఓం పరాశరసుతాయ నమః ౧౦
ఓం అమలాయ నమః
ఓం ద్వైపాయనాయ నమః
ఓం మాతృభక్తాయ నమః
ఓం శిష్టాయ నమః
ఓం సత్యవతీసుతాయ నమః
ఓం స్వయముద్భూతవేదాయ నమః
ఓం చతుర్వేదవిభాగకృతే నమః
ఓం మహాభారతకర్త్రే నమః
ఓం బ్రహ్మసూత్రప్రజాపతయే నమః
ఓం అష్టాదశపురాణానాం కర్త్రే నమః ౨౦
ఓం శ్యామాయ నమః
ఓం ప్రశిష్యకాయ నమః
ఓం శుకతాతాయ నమః
ఓం పింగజటాయ నమః
ఓం ప్రాంశవే నమః
ఓం దండినే నమః
ఓం మృగాజినాయ నమః
ఓం వశ్యవాచే నమః
ఓం జ్ఞానదాత్రే నమః
ఓం శంకరాయుఃప్రదాయ నమః ౩౦
ఓం శుచయే నమః
ఓం మాతృవాక్యకరాయ నమః
ఓం ధర్మిణే నమః
ఓం కర్మిణే నమః
ఓం తత్త్వార్థదర్శకాయ నమః
ఓం సంజయజ్ఞానదాత్రే నమః
ఓం ప్రతిస్మృత్యుపదేశకాయ నమః
ఓం సర్వధర్మోపదేష్ట్రే నమః
ఓం మృతదర్శనపండితాయ నమః
ఓం విచక్షణాయ నమః ౪౦
ఓం ప్రహృష్టాత్మనే నమః
ఓం సర్వపూజ్యాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం మునయే నమః

ఓం వీరాయ నమః
ఓం విశ్రుతవిజ్ఞానాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం అజ్ఞాననాశనాయ నమః
ఓం బ్రాహ్మకృతే నమః
ఓం పాద్మకృతే నమః ౫౦
ఓం ధీరాయ నమః
ఓం విష్ణుకృతే నమః
ఓం శివకృతే నమః
ఓం శ్రీభాగవతకర్త్రే నమః
ఓం భవిష్యరచనాదరాయ నమః
ఓం నారదాఖ్యస్య కర్త్రే నమః
ఓం మార్కండేయకరాయ నమః
ఓం అగ్నికృతే నమః
ఓం బ్రహ్మవైవర్తకర్త్రే నమః
ఓం లింగకృతే నమః ౬౦
ఓం వరాహకృతే నమః
ఓం స్కాందకర్త్రే నమః
ఓం వామనకృతే నమః
ఓం కూర్మకర్త్రే నమః
ఓం మత్స్యకృతే నమః
ఓం గరుడాఖ్యస్య కర్త్రే నమః
ఓం బ్రహ్మాండాఖ్యపురాణకృతే నమః
ఓం ఉపపురాణానాం కర్త్రే నమః
ఓం పురాణాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః ౭౦
ఓం కాశివాసినే నమః
ఓం బ్రహ్మనిధయే నమః
ఓం గీతాదాత్రే నమః
ఓం మహామతయే నమః

ఓం సర్వజ్ఞాయ నమః
ఓం సర్వసిద్ధయే నమః
ఓం సర్వశాస్త్రప్రవర్తకాయ నమః
ఓం సర్వాశ్రయాయ నమః
ఓం సర్వహితాయ నమః
ఓం సర్వస్మై నమః ౮౦
ఓం సర్వగుణాశ్రయాయ నమః
ఓం విశుద్ధాయ నమః
ఓం శుద్ధికృతే నమః
ఓం దక్షాయ నమః
ఓం విష్ణుభక్తాయ నమః
ఓం శివార్చకాయ నమః
ఓం దేవీభక్తాయ నమః
ఓం స్కందరుచయే నమః
ఓం గణేశాదృతే నమః
ఓం యోగవిదే నమః ౯౦
ఓం పైలాచార్యాయ నమః
ఓం ఋచః కర్త్రే నమః
ఓం శాకల్యార్యాయ నమః
ఓం యాజుషాయ నమః
ఓం జైమిన్యార్యాయ నమః
ఓం సామకర్త్రే నమః
ఓం సుమంత్వార్యాయ నమః
ఓం అథర్వకృతే నమః
ఓం రోమహర్షణసూతార్యాయ నమః
ఓం లోకాచార్యాయ నమః ౧౦౦
ఓం మహామునయే నమః
ఓం వ్యాసకాశీరతయే నమః
ఓం విశ్వపూజ్యాయ నమః
ఓం విశ్వేశపూజకాయ నమః

ఓం శాంతాయ నమః
ఓం శాంతాకృతయే నమః
ఓం శాంతచిత్తాయ నమః
ఓం శాంతిప్రదాయ నమః ౧౦౮

శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, నానావిధపరిమలపత్రపుష్పాణి సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, ధూపమాఘ్రాపయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, దీపం దర్శయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, అమృతం మహానైవేద్యం పానీయం చ నివేదయామి। నివేదనానంతరమ్ ఆచమనీయం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, కర్పూరతాంబూలం సమర్పయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, మంగలనీరాజనం దర్శయామి।
శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, ప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి।

శ్రీ-వ్యాసాచార్యేభ్యో నమః, ప్రార్థనాః సమర్పయామి।

జయతి పరాశరసూనుః
సత్యవతీహృదయనందనో వ్యాసః|
యస్యాస్యకమలగలితం
వాఙ్మయమమృతం జగత్ పిబతి||

## ॥వ్యాస-పూజా-చక్ర-దేవతా-స్మరణమ్॥

కృష్ణాయ శుద్ధచైతన్యాయ నమః
వాసుదేవాయ నమః
సంకర్షణాయ నమః
ప్రద్యుమ్నాయ నమః
అనిరుద్ధాయ నమః
బ్రహ్మణే నమః
సరస్వత్యై నమః
సనకాయ నమః
సనందనాయ నమః
సనాతనాయ నమః
సనత్కుమారాయ నమః
సనత్సుజాతాయ నమః
నారదాయ నమః
వేదవ్యాసాయ నమః
శుకాయ నమః
పైలాయ నమః
వైశంపాయనాయ నమః
జైమినయే నమః
సుమంతవే నమః
ద్రవిడాచార్యేభ్యో నమః
గౌడపాదాచార్యేభ్యో నమః
గోవిందభగవత్పాదాచార్యేభ్యో నమః

శంకరాచార్యేభ్యో నమః
పద్మపాదాచార్యేభ్యో నమః
సురేశ్వరాచార్యేభ్యో నమః
హస్తామలకాచార్యేభ్యో నమః
తోటకాచార్యేభ్యో నమః
సంక్షేపకాచార్యేభ్యో నమః
వివరణాచార్యేభ్యో నమః
పరాత్పరగురుభ్యో నమః
పరమేష్ఠిగురుభ్యో నమః
పరమగురుభ్యో నమః
గురుభ్యో నమః
అన్యేభ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయకర్తృభ్య
ఆచార్యేభ్యో నమః

నిగమానపి యోఽన్వశాచ్చతుర్ధా
వ్యధితాష్టాదశధాఽపి యః పురాణమ్।
స చ సాత్యవతేయ ఈప్సితం మే
సకలామ్నాయశిరోగురుర్విధత్తామ్ ॥౧॥

శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణమ్।
సూత్రభాష్యకృతౌ వందే భగవంతౌ పునః పునః॥౨॥

(అత్ర జగద్గురుపరంపరాస్తవం పఠేత్)

జయ జయ శంకర హర హర శంకర
జయ జయ శంకర హర హర శంకర।
కాంచీశంకర కామకోటిశంకర
హర హర శంకర జయ జయ శంకర॥


కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్।
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥

అనేన పూజనేన శ్రీ-వ్యాసాచార్యాః ప్రీయంతామ్।

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు।

❁

# ॥వ్యాసాష్టకస్తోత్రమ్॥




https://youtu.be/SuZE7LgBtdg

నమో జ్ఞానానలశిఖాపుంజపింగజటాభృతే|
కృష్ణాయాకృష్ణమహసే కృష్ణద్వైపాయనాయ తే||౧||

నమస్తేజోమయశ్మశ్రుప్రభాశబలితత్విషే|
వక్త్రవాగీశ్వరీపద్మరజసేవోదితశ్రియే ||౨||

నమః సంధ్యాసమాధాననిష్పీతరవితేజసే|
త్రైలోక్యతిమిరోచ్ఛేదదీపప్రతిమచక్షుషే ||3||

నమః సహస్రశాఖాయ ధర్మోపవనశాఖినే|
సత్త్వప్రతిష్ఠాపుష్పాయ నిర్వాణఫలశాలినే||౪||

నమః కృష్ణాజినజుషే బోధనందనవాసినే|
వ్యాప్తాయేవాలిజాలేన పుణ్యసౌరభలిప్సయా||౫||

నమః శశికలాకారబ్రహ్మసూత్రాంశుశోభినే|
శ్రితాయ హంసకాంత్యేవ సంపర్కాత్ కమలౌకసః||౬||

నమో విద్యానదీపూర్ణశాస్త్రాబ్ధిసకలేందవే|
పీయూషరససారాయ కవివ్యాపారవేధసే||౭||

నమః సత్యనివాసాయ స్వవికాశవిలాసినే|
వ్యాసాయ ధామ్నే తపసాం సంసారాయాసహారిణే||౮||

॥ఇతి కాశ్మీరికేణ క్షేమేంద్రకవినా కృతాయాం భారతమంజర్యామ్ ఉపసంహారే పఠితం వ్యాసాష్టకం సంపూర్ణమ్॥

❁

# ॥శ్రీకాంచీకామకోటిపీఠజగద్గురుపరంపరాస్తవః॥

(పంచషష్టితమైః పీఠాధిపతిభిః శ్రీమత్సుదర్శనమహాదేవేంద్రసరస్వతీశ్రీచరణైః ప్రణీతః)

[గురవే సర్వ-లోకానాం భిషజే భవ-రోగిణామ్ ।
నిధయే సర్వ-విద్యానాం దక్షిణామూర్తయే నమః ॥ ★౦ ॥]

నారాయణం పద్మభువం వసిష్ఠం శక్తిం చ తత్-పుత్ర-పరాశరం చ ।
వ్యాసం శుకం గౌడపదం మహాంతం గోవింద-యోగీంద్రమథాస్య శిష్యమ్ ॥ ౧ ॥

శ్రీ-శంకరాచార్యమథాస్య పద్మ-పాదం చ హస్తామలకం చ శిష్యమ్ ।
తం తోటకం వార్తిక-కారమన్యాన్ అస్మద్-గురూన్ సంతతమానతోఽస్మి ॥ ౨ ॥

సదాశివ-సమారంభాం శంకరాచార్య-మధ్యమామ్ ।
అస్మదాచార్య-పర్యంతాం వందే గురు-పరంపరామ్ ॥ ౩ ॥

(౧) సర్వ-తంత్ర-స్వతంత్రాయ సదాఽఽత్మాద్వైత-వేదినే ।
శ్రీమతే శంకరార్యాయ వేదాంత-గురవే నమః ॥ ౪ ॥

(★) అవిప్లుత-బ్రహ్మచర్యాన్ అన్వితేంద్ర-సరస్వతీన్ ।
ఆత్త-మిథ్యావార-పథాన్ అద్వైతాచార్య-సంకథాన్ ॥ ౫ ॥

ఆ-సేతు-హిమవచ్ఛైలం సదాచార-ప్రవర్తకాన్ ।
జగద్-గురూన్ స్తుమః కాంచీ-శారదా-మఠ-సంశ్రయాన్ ॥ ౬ ॥

(౨) పవిత్రితేతరాద్వైత-మఠ-పీఠీ-శిరోభువే ।
శ్రీ-కాంచీ-శారదా-పీఠ-గురవే భవ-భీరవే ॥ ౭ ॥

వార్తికాది-బ్రహ్మ-విద్యా-కర్త్రే బ్రహ్మావతారిణే ।
సురేశ్వరాచార్య-నామ్నే యోగీంద్రాయ నమో నమః ॥ ౮ ॥

(౩) అపోఽశ్నన్నేవ జైనాన్ య ఆ-ప్రాగ్జ్యోతిషమాచ్ఛినత్ ।
శిశుమాచార్య-వాగ్-వేణీ-రయ-రోధి-మహాబలమ్ ॥ ౯ ॥

సంక్షేప-శారీర-ముఖ-ప్రబంధ-వివృతాద్వయమ్ ।
బ్రహ్మస్వరూపార్య-భాష్య-శాంత్యాచార్యక-పండితమ్ ॥ ౧౦ ॥

సర్వజ్ఞ-చంద్ర-నామ్నా చ సర్వతో భువి విశ్రుతమ్ ।
సర్వజ్ఞ-సద్-గురుం వందే సర్వజ్ఞమివ భూ-గతమ్ ॥ ౧౧ ॥

(౪) మేధావినం సత్యబోధం వ్యాధూత-విమతోచ్చయమ్ ।
ప్రాచ్య-భాష్య-త్రయ-వ్యాఖ్యా-ప్రవీణం ప్రభుమాశ్రయే ॥ ౧౨ ॥

(౫) జ్ఞానానంద-మునీంద్రార్యం జ్ఞానోత్తమ-పరాభిధమ్ ।
చంద్రచూడ-పదాసక్తం చంద్రికా-కృతమాశ్రయే ॥ ౧౩ ॥

(౬) శుద్ధానంద-మునీంద్రాణాం విద్ధార్హత-మత-త్విషామ్ ।
ఆనందజ్ఞాన-సేవ్యానామ్ ఆలంబే చరణాంబుజమ్ ॥ ౧౪ ॥

(౭) సర్వ-శాంకర-భాష్యేషు-భాష్య-కర్తారమద్వయమ్ ।
సర్వ-వార్తిక-సద్-వృత్తి-కృతం శ్రీశైల-గం భజే ॥ ౧౫ ॥

(౮) కైవల్యానంద-యోగీంద్రాన్ కేవలం రాజ-యోగినః ।
కైవల్య-మాత్ర-నిరతాన్ కలయేమ జగద్-గురూన్ ॥ ౧౬ ॥

(౯) శ్రీ-కృపాశంకరార్యాణాం మర్యాదాతీత-తేజసామ్ ।
షణ్మతాచార్యక-జుషామ్ అంఘ్రి-ద్వంద్వమహం శ్రయే ॥ ౧౭ ॥

(౧౦) మహిష్ఠాయ నమస్తస్మై మహాదేవాయ యోగినే ।
సురేశ్వరాపరాఖ్యాయ గురవే దోష-భీరవే ॥ ౧౮ ॥

(౧౧) స్తుమః సదా శివానంద-చిద్ఘనేంద్ర-సరస్వతీన్ ।
కామాక్షీ-చంద్రమౌల్యర్చా-కలనైక-లసన్మతీన్ ॥ ౧౯ ॥

(౧౨) సార్వభౌమాభిధ-మహా-వ్రత-చర్యా-పరాయణాన్ ।
వందే జగద్-గురూంశ్చంద్రశేఖరేంద్ర-సరస్వతీన్ ॥ ౨౦ ॥

(౧౩) సమా-ద్వాత్రింశదత్యుగ్ర-కాష్ఠ-మౌన-సమాశ్రయాన్ ।

జిత-మృత్యూన్ మహా-లింగ-భూతాన్ సచ్చిద్ఘనాన్ నుమః ॥ ౨౧ ॥

(౧౪) మహా-భైరవ-దుస్తంత్ర-దుర్ధాంత-ధ్వాంత-భాస్కరాన్ ।
విద్యాఘనాన్ నమస్యామి సర్వ-విద్యా-విచక్షణాన్ ॥ ౨౨ ॥

(౧౫) ఆచార్య-పద-పాథోజ-పరిచర్యా-పరాయణమ్ ।
గంగాధరం నమస్యామః సదా గంగాధరార్చకమ్ ॥ ౨౩ ॥

(౧౬) జగజ్జయి-సు-సౌరాష్ట్ర-జరదృష్టి-మదాపహాన్ ।
శక-సిల్వక-దర్ప-ఘ్నాన్ ఈడీమహి మహాయతీన్ ॥ ౨౪ ॥

(౧౭) చతుస్సముద్రీ-క్రోడ-స్థ-వర్ణాశ్రమ-విచారకాన్ ।
శ్రిత-విప్ర-వ్రజ-స్కంధ-సువర్ణాందోలికా-చరాన్ ॥ ౨౫ ॥

ప్రత్యహం బ్రహ్మ-సాహస్ర-సంతర్పణ-ధృత-వ్రతాన్ ।
సదాశివ-సమాహ్వానాన్ స్మరామః సద్-గురూన్ సదా ॥ ౨౬ ॥

(౧౮) మాయా-లోకాయతీ-భూత-బృహస్పతి-మదాపహాన్ ।
వందే సురేంద్ర-వంద్యాంఘ్రీన్ శ్రీ-సురేంద్ర-సరస్వతీన్ ॥ ౨౭ ॥

(౧౯) శ్రీవిద్యా-కరుణా-లబ్ధ-బ్రహ్మ-విద్యా-హృతామయాన్ ।
వందే వశంవద-ప్రాణాన్ మునీన్ విద్యాఘనాన్ ముహుః ॥ ౨౮ ॥

(౨౦) విద్యాఘన-కృపా-లబ్ధ-సర్వ-వేదాంత-విస్తరమ్ ।
కౌతస్కుతోత్పాత-కేతుం నిశ్శంకం నౌమి శంకరమ్ ॥ ౨౯ ॥

(౨౧) చంద్రచూడ-పద-ధ్యాన-ప్రాప్తానంద-మహోదధీన్ ।
యతీంద్రాంశ్చంద్రచూడేంద్రాన్ స్మరామి మనసా సదా ॥ ౩౦ ॥

(౨౨) నమామి పరిపూర్ణ-శ్రీ-బోధాన్ గ్రావాభిలాపకాన్ ।
యదీక్షణాత్ పలాయంత ప్రాణినామామయాధయః ॥ ౩౧ ॥

(౨౩) సచ్చిత్సుఖాన్ ప్రపద్యేఽహం సుఖమాప్త-గుహా-స్థితీన్ ।
(౨౪) చిత్సుఖాచార్యమీడేఽహం సత్సుఖం కోంకణాశ్రయమ్ ॥

(౨౫) భజే శ్రీ-సచ్చిదానంద-ఘనేంద్రాన్ రస-సాధనాత్ ।
లింగాత్మనా పరిణతాన్ ప్రభాసే యోగ-సంశ్రితే ॥ ౩౩ ॥

(౨౬-౨౭-౨౮) భగవత్పాద-పాదాబ్జాసక్తి-నిర్భిక్త-మానసాన్ ।
ప్రజ్ఞాఘనం చిద్విలాసం మహాదేవం చ మైథిలమ్ ॥ ౩౪ ॥

(౨౯-౩౦) పూర్ణబోధం చ బోధం చ భక్తి-యోగ-ప్రవర్తకమ్ ।
(౩౧) బ్రహ్మానందఘనేంద్రం చ నమామి నియతాత్మనః ॥ ౩౫ ॥

(౩౨) చిదానందఘనేంద్రాణాం లంబికా-యోగ-సేవినామ్ ।
జీర్ణ-పర్ణాశినాం పాదౌ ప్రపద్యే మనసా సదా ॥ ౩౬ ॥

(౩౩) సచ్చిదానంద-నామానం శివార్చన-పరాయణమ్ ।
భాషా-పంచదశీ-ప్రాజ్ఞం భావయామి సదా ముదా ॥ ౩౭ ॥

(౩౪) భూ-ప్రదక్షిణ-కర్మైక-సక్తం శ్రీ-చంద్రశేఖరమ్ ।
త్రాత-దావాగ్ని-సందగ్ధ-కిశోరకముపాస్మహే ॥ ౩౮ ॥

(౩౫) చిత్సుఖేంద్రం సుఖేనైవ క్రాంత-సహ్య-గుహా-గృహమ్ ।
కామ-రూప-చరం నానా-రూప-వంతముపాస్మహే ॥ ౩౯ ॥

(౩౬) నిర్దోష-సంయమ-ధరాన్ చిత్సుఖానంద-తాపసాన్ ।
(౩౭) విద్యాఘనేంద్రాన్ శ్రీవిద్యా-వశీ-కృత-జనాన్ స్తుమః ॥

(౩౮) శంకరేంద్ర-యతీంద్రాణాం పాదుకే బ్రహ్మ-సంభృతే ।
నమామి శిరసా యాభ్యాం త్రీన్ లోకాన్ వ్యచరన్మునిః ॥ ౪౧ ॥

(౩౯-౪౦) సచ్చిద్విలాస-యోగీంద్రం మహాదేవేంద్రముజ్జ్వలమ్ ।
(౪౧) గంగాధరేంద్రమప్యేతాన్ నౌమి వాది-శిరోమణీన్ ॥

(౪౨-౪౩) బ్రహ్మానందఘనేంద్రాఖ్యాంస్తథాఽఽనందఘనానపి ।
(౪౪) పూర్ణబోధ-మహర్షీంశ్చ జ్ఞాన-నిష్ఠానుపాస్మహే ॥ ౪౩

(౪౫) వృత్త్యాఽఽజగర్యా శ్రీశైల-గుహా-గృహ-కృత-స్థితీన్ ।


9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

శ్రీమత్-పరశివాభిఖ్యాన్ సర్వాతీతాన్ శ్రయే సదా ॥ ౪౪ ॥

(౪౬-౪౭) అన్యోన్య-సదృశాన్యోన్యౌ బోధ-శ్రీ-చంద్రశేఖరౌ ।
ప్రణవోపాసనా-సక్త-మానసౌ మనసా శ్రయే ॥ ౪౫ ॥

(౪౮) ముక్తి-లింగార్చనానంద-విస్మృతాశేష-వృత్తయే ।
చిదంబర-రహస్యంతర్లీన-దేహాయ యోగినే ॥ ౪౬ ॥

అద్వైతానంద-సామ్రాజ్య-విద్రుతాశేష-పాప్మనే ।
అద్వైతానందబోధాయ నమో బ్రహ్మ సమీయుషే ॥ ౪౭ ॥

(౪౯-౫౦) శ్రయే మహాదేవ-చంద్రశేఖరేంద్ర-మహామునీ ।
మహావ్రత-సమారబ్ధ-కోటి-హోమాంత-గామినౌ ॥ ౪౮ ॥

(౫౧) విద్యాతీర్థ-సమాహ్వానాన్ శ్రీవిద్యా-నాథ-యోగినః ।
విద్యయా శంకర-ప్రఖ్యాన్ విద్యారణ్య-గురూన్ భజే ॥ ౪౯ ॥

(౫౨) శంకరానంద-యోగీంద్ర-పద-పంకజయోర్యుగమ్ ।
బుక్క-భూప-శిరోరత్నం స్మరామి సతతం హృదా ॥ ౫౪ ॥

(౫౩) శ్రీ-పూర్ణానంద-మౌనీంద్రం నేపాల-నృప-దేశికమ్ ।
అవ్యాహత-స్వ-సంచారం సంశ్రయామి జగద్-గురుమ్ ॥ ౫౫ ॥

(౫౪-౫౫) మహాదేవశ్చ తచ్ఛిష్యశ్చంద్రశేఖర-యోగ్యపి ।
స్తాం మే హృది సదా ధీరావద్వైత-మత-దేశికౌ ॥ ౫౬ ॥

(౫౬) ప్రవీర-సేతు-భూపాల-సేవితాంఘ్రి-సరోరుహాన్ ।
భజే సదాశివేంద్ర-శ్రీ-బోధేశ్వర-గురూన్ సదా ॥ ౫౭ ॥

(౫౭) సదాశివ-శ్రీ-బ్రహ్మేంద్ర-ధృత-స్వ-పద-పాదుకాన్ ।
ధీరాన్ పరశివేంద్రార్యాన్ ధ్యాయామి సతతం హృది ॥ ౫౮ ॥

(౫౮) ఆత్మబోధ-యతీంద్రాణామా-శీతాచల-చారిణామ్ ।
అన్య-శ్రీ-శంకరాచార్య-ధీ-కృతామంఘ్రిమాశ్రయే ॥ ౫౯ ॥

(౫౯) భగవన్నామ-సామ్రాజ్య-లక్ష్మీ-సర్వస్వ-విగ్రహాన్ ।
శ్రీమద్-బోధేంద్ర-యోగీంద్ర-దేశికేంద్రానుపాస్మహే ॥ ౬౦ ॥

(౬౦) అద్వైతాత్మప్రకాశాయ సర్వ-శాస్త్రార్థ-వేదినే ।
విధూత-సర్వ-భేదాయ నమో విశ్వాతిశాయినే ॥ ౬౧ ॥

(౬౧) ఆ సప్తమాజ్జీర్ణ-పర్ణ-జల-వాతారుణాంశుభిః ।
కృత-స్వ-ప్రాణ-యాత్రాయ మహాదేవాయ సన్నతిః ॥ ౬౨ ॥

(౬౨) చోల-కేరల-చేరౌడ్ర-పాండ్య-కర్ణాట-కోంకణాన్ ।
మహారాష్ట్రాంధ్ర-సౌరాష్ట్ర-మగధాదీంశ్చ భూ-భుజః ॥ ౬౩ ॥

శిష్యానా-సేతు-శీతాద్రి శాసతే పుణ్య-కర్మణే ।
శ్రీ-చంద్రశేఖరేంద్రాయ జగతో గురవే నమః ॥ ౬౪ ॥

(౬౩) నిష్పాప-వృత్తయే నిత్య-నిర్ధూత-భవ-క్లప్తయే ।
మహాదేవాయ సతతం నమోఽస్తు నత-రక్షిణే ॥ ౬౫ ॥

(౬౪) శ్రీవిద్యోపాసనా-దార్ఢ్య-వశీ-కృత-చరాచరాన్ ।
శ్రీ-చంద్రశేఖరేంద్రార్యాన్ శంకర-ప్రతిమాన్ నుమః ॥ ౬౬ ॥

॥ పరిశిష్టమ్ ॥

(౬౫) కలానామాశ్రయం దేవీ-సాన్నిధ్యానుభవం సదా ।
సుదర్శన-మహాదేవ-గురుం సత్యేక్షణం నుమః ॥ ★౧ ॥

(౬౬) అద్వైత-రక్షణే విజ్ఞాన్ వాగ్మీ యః ప్రైరయద్ దృఢమ్ ।
శ్రీ-చంద్రశేఖరేంద్రో మే ధునోత్వాంతర-కల్మషమ్ ॥ ★౨ ॥

(౬౭) గురు-శుశ్రూషణాసక్తి-సమర్పిత-నిజాఖిలమ్ ।
యువానం శాంతి-భూమానం మహాదేవం గురుం శ్రయే ॥ ★౩ ॥

(౬౮) అపార-కరుణా-సింధుం జ్ఞాన-దం శాంత-రూపిణమ్ ।
శ్రీ-చంద్రశేఖర-గురుం ప్రణమామి ముదాఽన్వహమ్ ॥ ★౪ ॥

(౬౯) దేవే దేహే చ దేశే చ భక్త్యారోగ్య-సుఖ-ప్రదమ్ ।
బుధ-పామర-సేవ్యం తం శ్రీ-జయేంద్రం నమామ్యహమ్ ॥ ★౫ ॥

(౭౦) నమామః శంకరాన్వాఖ్య-విజయేంద్ర-సరస్వతీమ్ ।
శ్రీ-గురుం శిష్ట-మార్గానునేతారం సన్మతి-ప్రదమ్ ॥ ★౬ ॥

(★) శ్రీ-కాంచీ-శారదా-పీఠ-సంస్థితానామిమాం క్రమాత్ ।
స్తుతిం జగద్-గురూణాం యః పఠేత్ స సుఖ-భాగ్ భవేత్ ॥ ౬౭ ॥

❁

## ॥వ్యాసాష్టోత్తరశతనామస్తోత్రమ్॥

నారాయణకులోద్భూతో నారాయణపరో వరః|
నారాయణావతారశ్చ నారాయణవశంవదః||౧||

స్వయంభూవంశసంభూతో వసిష్ఠకులదీపకః|
శక్తిపౌత్రః పాపహంతా పరాశరసుతోఽమలః||౨||

ద్వైపాయనో మాతృభక్తః శిష్టః సత్యవతీసుతః|
స్వయముద్భూతవేదశ్చ చతుర్వేదవిభాగకృత్||3||

మహాభారతకర్తా చ బ్రహ్మసూత్రప్రజాపతిః|
అష్టాదశపురాణానాం కర్తా శ్యామః ప్రశిష్యకః||౪||

శుకతాతః పింగజటః ప్రాంశుర్దండీ మృగాజినః|
వశ్యవాగ్ జ్ఞానదాతా చ శంకరాయుఃప్రదః శుచిః||౫||

మాతృవాక్యకరో ధర్మీ కర్మీ తత్త్వార్థదర్శకః|
సంజయజ్ఞానదాతా చ ప్రతిస్మృత్యుపదేశకః||౬||

సర్వధర్మోపదేష్టా చ మృతదర్శనపండితః|
విచక్షణః ప్రహృష్టాత్మా సర్వపూజ్యః ప్రభుర్మునిః||౭||

వీరో విశ్రుతవిజ్ఞానః ప్రాజ్ఞశ్చాజ్ఞాననాశనః|
బ్రాహ్మకృత్ పాద్మకృద్ ధీరో విష్ణుకృచ్ఛివకృత్ తథా||౮||

శ్రీభాగవతకర్తా చ భవిష్యరచనాదరః।
నారదాఖ్యస్య కర్తా చ మార్కండేయకరోఽగ్నికృత్॥౯॥

బ్రహ్మవైవర్తకర్తా చ లింగకృచ్చ వరాహకృత్।
స్కాందకర్తా వామనకృత్ కూర్మకర్తా చ మత్స్యకృత్॥౧౦॥

గరుడాఖ్యస్య కర్తా చ బ్రహ్మాండాఖ్యపురాణకృత్।
ఉపపురాణానాం కర్తా పురాణః పురుషోత్తమః॥౧౧॥

కాశీవాసీ బ్రహ్మనిధిర్గీతాదాతా మహామతిః।
సర్వజ్ఞః సర్వసిద్ధిశ్చ సర్వశాస్త్రప్రవర్తకః॥౧౨॥

సర్వాశ్రయః సర్వహితః సర్వః సర్వగుణాశ్రయః।
విశుద్ధః శుద్ధికృద్ దక్షో విష్ణుభక్తః శివార్చకః॥౧౩॥

దేవీభక్తః స్కందరుచిర్గణేశాదృచ్చ యోగవిత్।
పైలాచార్య ఋచః కర్తా శాకల్యార్యశ్చ యాజుషః॥౧౪॥

జైమిన్యార్యః సామకర్తా సుమంత్వార్యోఽప్యథర్వకృత్।
రోమహర్షణసూతార్యో లోకాచార్యో మహామునిః॥౧౫॥

వ్యాసకాశీరతిర్విశ్వపూజ్యో విశ్వేశపూజకః।
శాంతః శాంతాకృతిః శాంతచిత్తః శాంతిప్రదస్తథా॥౧౬॥

॥ఇతి వ్యాసాష్టోత్తరశతనామస్తోత్రం సంపూర్ణమ్॥

❀❀❀



Śrī Vyāsācārya with Śrī Śaṅkarācārya

**Translators:** Brahmashri Thanjavur Venkatesan (Telugu), Shri Ganesan Srinivasan (English), Shri Dr P P Narayanaswami (Malayalam), Shri Ramaprasad K V (Kannada) and Sou Vancchitha Bharaneedharan (Hindi).